పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 02, 2021.

ఈ 2021 సంవత్సరంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు పర్చవలసి వున్నందున , ఆదిశగా అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రణాళికాబద్దంగా పనిచేసే విధంగా కార్యక్రమం రూపొందించుకోవాలని కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి పెర్కొన్నారు.

శనివారం కలెక్టర్ తన కార్యాలయపు సమావేశ మందిరం నుండి జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ, జి.రాజకుమారిలతో కలిసి క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ నాటికి లబ్ధిదారులకు సంతృప్తి పర్చే విధంగా పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదట విడతగా లక్ష 54వేలు పట్టాలు అందిస్తున్న నేపధ్యంలో దీనిని అమలు పర్చడానికి డివిజన్ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమం అనంతరం గృహనిర్మాణాలు చేపట్టవలసి వుందనీ వాటికి కావలసిన సామాగ్రి విషయంలో అప్రమత్తంగా వుండాలన్నారు. ముఖ్యంగా సామాగ్రి పెట్టె గొడౌన్లు లేఅవుట్ కు దగ్గరలోను, ఎటువంటి లోటు పాట్లు లేని విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటికే పట్టాలు పొందిన లబ్ధిదారులు సంతృప్తికరంగా వున్నారని, ప్రభుత్వం నిర్ధేశించిన మూడు ఎంపికలను వివరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. సొంత స్థలం వున్న వారికి పొదిషన్ పట్టాలు ఇవ్వాలని ఒక వేళ పట్టా పొందడానికి అర్హత లేక పోతే ఎందుకు అర్హత లేదో వ్రాత పూర్వకంగా ఆయా లబ్ధిదారులకు అందజేయాలన్నారు.

ఉపాధిహామి నిధులతో జరుగుతున్న ఇండ్ల పట్టాల లేఅవుట్ పనులను పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చేయాలని దీనిపై సామాజిక తనిఖీ వుంటుందని లేఅవుట్ పనులపై క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ దిశా దశ నిర్ధేశం చేసారు.

గృహనిర్మాణంలో రాష్ట్రంలోని 13 జిల్లాలలో ఐదు జిల్లాలకు చెల్లిస్తున్న మొత్తాన్ని ఒక్క తూర్పుగోదావరి జిల్లాలోనే ప్రభుత్వం వెచ్చిస్తుందని, దీని ప్రాధాన్యతను గుర్తించి అధికారులు పనిచేయాలన్నారు. తిరస్కరించిన ధరఖాస్తులను ఎందుకు తిరస్కరించింది రికార్డు చేయాలన్నారు.

జగనన్నతోడు , ప్రధానమంత్రి స్వానిధి, వైఎస్ఆర్ భీమా, చేయూత లాంటి పథకాలు అమలులో బ్యాంకర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. బ్యాంక్ సిబ్బంది కంటే సచివాలయం సిబ్బంది ఎక్కువ మంది వున్నారని, సంక్షేమ పథకాలు అమలులో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పని తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ పెండింగ్ ధరఖాస్తులను పరిష్కరించాలన్నారు. జగనన్న తోడు లాంటి పథకాలు అమలు వలన అసంఘటిత రంగంలో వున్న వారిని సంఘటిత రంగంలోనికి తీసుకొచ్చేందుకు ఎన్ని అవకాశాలు వున్నాయని కలెక్టర్ సంక్షేమ పథకాల అమలుపై అనేక సూచనలు చేశారు.

వైఎస్ఆర్ చేయూత పథకంలో పశువుల పంపిణీలో లబ్ధిదారులకు లబ్ధిచేకూర్చే విధంగా బ్యాంకు సహకారం తీసుకోవాలన్నారు.

జిల్లాలో కోడిపందాల నియంత్రించే విధంగా చర్యలు -కలెక్టర్ ః-

జిల్లాలో ఏ ప్రాంతంలోను కోడిపందాలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కోడి పందాలు నిషేదం పై కోర్టు ఆదేశాలు వున్నాయని వీటిని పాటించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. మండల స్థాయి లోని తాహల్థార్,ఎమ్పిడిఓ, పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, పశువైద్యాధికారితో కలిసి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏ ప్రాంతంలో కోడిపందాలు జరుగుతున్నాయనేది ముందుగానే గుర్తించి అలాంటి చోట్ల కఠిన నిబంధనలు పాటించడం తో పాటు 144 సెక్షన్ అమలు పర్చాలని అధికారులను సూచించారు. ఈ నెల 7వ తేదీ నుండి కోడిపందాలపై రోజు వారీ నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి భూముల రీసర్వేకు సన్నాహాలు – జేసి లక్ష్మీశ

జిల్లాలో ఈ నెల 7వ తేదీ నుండి భూముల స్వచ్ఛతీకరణ సర్వే( ప్యూరీ ఫికేషన్ ఆఫ్ ల్యాండ్ సర్వే) పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిపై డివిజన్ స్థాయిలో శిక్షణ తరగతి నిర్వహించాలన్నారు. ఇప్పటికే సర్వే బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ వీరంతా శిక్షణపొంది సర్వే పనులు చేపట్టే విధంగా ప్రణాళిభద్దంగా పనిచేయాలనే జేసి లక్ష్మీశ తెలిపారు.

ఈ సమావేశంలో జేసిజి.రాజకుమారి ఎన్ఆర్ఇజి ఎస్ పనులు అమలు జరుగుతున్న తీరును వివరించారు. డిఆర్ఓ సి.హెచ్.సత్తిబాబు ఉపాధ్యాయ నియోజకవర్గాల ఓటర్ల జాబితా తయారీపై పలుసూచనలు చేశారు.

ఈ సమావేశంలో జెడ్.పి సిఇఓ ఎన్.వి.వి.సత్యనారాయణ, ఎస్.ఆర్ డబ్ల్యూఎస్ టి.గాయిత్రిదేవి, డిపిఓ నాగేశ్వర నాయక్, పిడి హౌసింగ్ వీరేశ్వర ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)